## చికిత్స పేరుతో అమ్మాయిల్ని అనుభవించే డాక్టర్‌కి ఓ అద్భుత శక్తి చెప్పిన గుణపాఠం?

# గంటి రమాదేవి కథ

## వీడు వాడి కొడుకా!

సెక్సు స్పెషలిస్టు ఎస్.ఎస్. హోప్‌కి తెలియందా పనే. పట్నమూ, పల్లెకాని ఆ వూళ్ళో డాక్టర్ నరసింహం (ఎస్.ఎస్.హోప్) ప్రాక్టీసు జోరుగా వుంది.

కాలేజీ కుర్రాళ్ళు, టీనేజీ అమ్మాయిలు రహస్యంగా హోప్‌ను కలుసుకుని సలహాలు పొందుతూ వుంటారు. వయస్సులో వున్న వితంతువులు, భర్తలు విదేశాల్లో (ముఖ్యంగా కొయిటా, దుబాయ్‌లో) వున్న భార్యామణులు హోప్ సలహా కోసం వస్తూ వుంటారు.

మందులు సలహాలు ఇచ్చి వారిని తృప్తిపరచి పంపుతూ వుంటాడు హోప్. హోప్‌ను చూస్తే ఆ వూళ్ళో చాలామందికి అసూయ. అరుదుగా లభించే అవకాశాలు హోప్‌కు సర్వసామాన్యంగా దొరుకుతూ వుంటాయి. చెయ్యి పట్టుకుంటే చెంపపగులగొట్టే అమ్మాయిలు కుక్కిన పేనుల్లా పడివుంటారు హోప్ ఏం చేస్తున్నా!

అందమైన వాళ్ళ శరీరాల మీద కప్పివున్న అనవసర ఆచ్ఛాదనలు నిర్భయంగా తొలగించగలిగే ఒకే ఒక్కడు డాక్టర్ హోప్. ట్రీట్‌మెంటు పేరుతో తన సెక్సు సరదాలు తీర్చుకుంటూ వుంటాడని జనం అనుకుంటూ వుంటారు. అది అక్షరాలా నిజం కూడా!

పాతిక దాటి ముప్ఫైపడిలో పడినా పెళ్ళి చేసుకోలేదు హోప్. పాలు సమృద్ధిగా దొరుకుతూవుంటే పాల వ్యాన్ కోసం



పరుగెత్తే అవసరం లేదు గదా!

ఆ రోజు క్లినిక్ మూసేస్తూ వుండే పంకజం వెనుక గుమ్మగుండా వచ్చింది. ఇరవైరెండేళ్ళ పంకజం, పగడంలా ఎర్రగా వుంటుంది. వోణీకూడా జారిపోయే సిల్కులాటి నున్నని శరీరం. అందంగా వుండే ఆమెలోపల ఆకలితో అలమటిస్తున్న ఆడసింహం దాగివుందని వల్లటి ఆమె కళ్ళు

ఆ కళ్ళలో దాహం చెబుతూ వుంటాయి. పంకజాన్ని చూసి పరమాన్నం తిన్నవాడిలా ఆనందపడిపోయాడు హోప్. "చక్కెర కేళీ లాంటి ఈ పిల్ల ఇవాల్టికి చిక్కింది. ఆకుచాటు పిందెలా వున్న ఈ అమ్మాయిని ఆ ఆకును తొలగించి ఆ పిందెని దగ్గరగా చూడొచ్చు. తాకొచ్చు ఏమైనా చెయ్యొచ్చు ట్రీట్‌మెంట్ మరి!

"పంకజం! రా! రా!... క్లినిక్ కట్టేసి వెళ్ళిపోదాం అనుకుంటున్నాను.." అన్నాడు హోప్. నల్లగా నిగనిగలాడుతూ దున్నపోతు స్థాయిలో వెలుగుతున్న హోప్‌ని చూసి పంకజం బెదిరింది.

"డాక్టర్! నాకో సమస్య!" తటపటాయిస్తూ అంది పంకజం.

నెలతప్పిన అమ్మాయి గుప్తరోగాన్ని అప్పుడే తెలుసుకున్న అబ్బాయి మాట్లాడే మొదటి మాటలు.

"చెప్పు!"

"మీరు నమ్ముతారో లేదో!"

హోప్ నవ్వి అన్నాడు— "పరీక్షించి తెలుసుకుంటాను— బల్లమీద పడుకో.."

"అది కాదు డాక్టర్!..."

"నిర్భయంగా చెప్పు!.."

అర్ధరాత్రి ఆవేశంలో పరిస్థితులు అనుకూలించినప్పుడు పక్కింటి అబ్బాయి, పక్కన చేరి ఒక్కసారి (!) ఏదో చేస్తే ఆ మాత్రానికే ఏదో అయిందని చెప్పే అమ్మాయిల్ని చాలా చూశాడు హోప్?

"రాత్రుళ్ళు నేను మేడమీద ఆరుబయట పడుకుంటాను. ఒకరోజు... పైనున్న నిండు పున్నమిని చూస్తూ చల్లగాలి అనుభవిస్తూ పడుకున్న నాకు మాగన్నుగా నిద్రపట్టింది. "! పంకజం చెప్పడం మొదలుపెట్టింది... ". నా దగ్గరగా ఎవరో నిలబడి వున్నట్టనిపించి వులిక్కిపడ్డాను.

తెల్లటి స్ఫటికంలా మెరుస్తున్న మనిషి. వెన్నెల్లో ఆ మనిషి నుంచి వచ్చే కాంతి చుట్టుపక్కల ప్రతిఫలిస్తోంది. నేను ఆశ్చర్యంగా చూస్తున్నాను. అతని మొహరే చాలా అద్భుతంగా అందంగా వుంది. శరీరంలో ఒక్క లోపం కూడా లేదు. నా దగ్గరగా వచ్చాడు. నా మీదకు వంగాడు. మెత్తని సుగంధం ఆ ప్రదేశం అంతా వ్యాపించింది. మృదువుగా నా శరీరాన్ని తాకాడు. మెస్మరైజ్ చేయబడ్డ దానిలా అతనేం చేస్తున్నా వారించలేక పోయాను.

అతనేం చేస్తున్నాడో తెలుసుకునే లోపల నా వలువల్ని వలిచి నగ్నంగా పెట్టాడు. పుచ్చపువ్వులాంటి చంద్రునికాంతి. ఆ దివ్య పురుషుడి శరీరంనుంచి ప్రసరించే కాంతి. నన్ను నేను చూసుకున్నాను అంత అందమైన శరీరం నాకుందని నేనెప్పుడూ అనుకోలేదు. మెత్తని నా స్వర్ణకుంభాలు మృదువైన అతని చేతుల్లో నలిగిపోతున్నాయి. ఆడుకుంటున్నాయి. అలిసిపోతున్నాయి. ఎగిరిపడుతూ వున్నాయి.

అతని రెండో చెయ్యి నా శరీరం మధ్య భాగంలో పడింది. మెరుపులో వుండే వేల వోల్టుల ఎలక్ట్రిక్ షాక్ అప్పుడు తగిలింది. నేను వివశనయ్యాను.

ఆ తర్వాత అద్భుతమైన ఆ అనుభవం ఏ స్త్రీకి లభించి వుండదు. ఆ దివ్యానుభూతి ఒక దివ్య మానవుడే ఇవ్వగలడు. మామూలు

మగాడికది సాధ్యం కాదు.

కొంతసేపైన తర్వాత వెళ్ళిపోయాడు. ఆ అనుభవం ఇచ్చిన మైకంలో నేనలా ఎంతసేపున్నానో తెలియదు.

తెల్లారిన తర్వాత భయంవేసింది. పెళ్ళి కాని నేను అందుకోకూడని అనుభవాన్ని రుచి చూశాను. మళ్ళీ అలా జరగరాదని అనుకున్నాను. ఆ రాత్రినుంచి ఇంట్లోనే పడుకోవాలని అనుకున్నాను.

రాత్రి అవగానే నా శరీరం గోలపెట్టింది. నరాలు తియ్యగా బంధించాయి. బిగపట్టాయి. తెగేవరకు లాగుతున్నాయి. బలహీనమైన మనస్సు శరీరాన్ని తొందరచేసింది. పరుగెత్తుకు వెళ్ళి మేడమీద పడుకున్నాను. ఆ దివ్య పురుషుడి స్పర్శ కోసం తహతహ లాడుతున్నాను. అర్ధరాత్రికి వచ్చాడు. కాలం ఏ మాత్రం వృధా చెయ్యకుండా అతన్ని నాలో కలుపుకున్నాను..."

పంకజం ఆగి మళ్ళీ అంది.

"ఇలా నాలుగు నెలలనుంచి జరుగుతోంది.." హోప్స్ ఆ అమ్మాయి కేసి అనుమానంగా చూశాడు. బల్ల ఎక్కమన్నాడు. అలవాటుగా వళ్ళంతా తడిమాడు. వళ్ళు వేడెక్కింది. అలవాటుగా తన శరీరాన్ని తాకించబోయాడు. పంకజం ఒక్క ఉదుటున లేచి నిలబడింది. కోపంతో బుసలు కొడుతూ అంది.

"ట్రీట్‌మెంట్ పేరుతో నువ్వు చేస్తున్నది ఇదా?..."

హోప్స్ వంకరగా నవ్వి అన్నాడు.

"నీ దివ్య పురుషుడి కథలాగే ఇదీను... అఫ్‌కోర్సు... కడుపు పోడానికి మందులున్నాయి. మందిచ్చేందుకు ఇది నా ఫీజు.."

"డాక్టర్! నేను నిన్ను కొట్టను... తిట్టను రాత్రి నా ప్రియుడు వచ్చినప్పుడు చెప్తాను. అతనే నీకు శాస్తి చేస్తాడు.." అని విసవిసా వెళ్ళిపోయింది పంకజం.

వెటకారంగా నవ్వి అన్నాడు హోప్స్.

"రమ్మను వెధవని... ఒక దెబ్బ ఇచ్చానంటే.. 'బేర్' మనాలి..."



## విదేశీ భారతీయులు

ప్రపంచంలోని 156 దేశాలలో మన దేశస్థులు దాదాపు తొమ్మిది మిలియన్లు దాకా వున్నారు. వీరిలో అతి ఎక్కువమంది అంటే 11 లక్షల 70 వేలమంది మలేషియాలోనూ, 10 లక్షల 27వేలమంది శ్రీలంకలోనూ, దక్షిణాఫ్రికాలో 8 లక్షల 50వేలమందీ, బ్రిటన్‌లో 7 లక్షల 89వేల మందీ, మారిషస్‌లో 6 లక్షల 98వేలమందీ వున్నారు! ఆ తర్వాత అమెరికాలో అయిదు లక్షలమందీ, ఫిజీలో 3 లక్షల 39వేలమందీ, సౌదీ అరేబియాలో 2 లక్షల 50 వేల మందీ, సింగపూర్, హాలెండ్‌లలో లక్షమందీ వున్నారు! స్వీడన్, ఇథియోపియా జపాన్‌వంటి దేశాలలో పదివేల మంది కంటే తక్కువ మంది వున్నారట

జూపిటర్

హోప్స్ ఆ తర్వాత పంకజం సంగతి మర్చిపోయాడు. రెండో రోజు రాత్రి హఠాత్తుగా గుర్తుకొచ్చింది.

"పాలకోవా బిళ్ళలాటి పిల్ల అనుభవించనివ్వకుండా జారిపోయింది... మంచి జాణ... ఏం కట్టు కథ చెప్పింది... దివ్య పురుషుడట! దివ్య పురుషుడు... కడుపు పెద్దదైతే మళ్ళీ పరుగెత్తుకుంటూ వస్తుంది... అప్పుడు చేస్తా నీ పని... రా... రా"

కొంచెం మందు మహిమతో కొంచెం స్వాభావికతవల్లా కొంచెం కోపంవల్ల హోప్స్ ఆవేశపడుతున్నాడు.

అర్ధరాత్రి నిద్రలో ఉలిక్కిపడి లేచాడు. చీకట్లో ఎవరో వున్నారు. చెవి దగ్గరగా పెట్టి "పంకజం... పంకజం.." అన్నాడు. నిద్ర ఎగిరిపోయింది హోప్స్‌కు.

మంచం ఒక్కసారి పైకిలేచి క్రిందపడింది. అదిరిపడ్డాడు హోప్స్. ఆ వచ్చినవాడు హోప్స్‌ను ఎత్తి కుదేశాడు ఎముకలు కలుక్కుమన్నాయి. 'అబ్బా' అని అరిచాడు హోప్స్. దడదడా వాయిగా వాయించాడు. తెలివి తప్పింది. చప్పుడు కాకుండా వెళ్ళిపోయాడు ఆ మనిషి.

తెలివి వచ్చిన తర్వాత

"పంకజం చెప్పిన ఆ దివ్యుడు వీడే అయ్యుండాలి... దూదిపింజలా ఎలా ఎత్తాడు... పహిల్వాన్ అయ్యుండాలి.." అనుకున్నాడు. అయినా అనుమానం తీరలేదు ఎవరినైనా తెలిసిన వాళ్ళనడిగితే!

ఆ రోజే బయలుదేరి నగరం బయలుదేరాడు. తనకు బాగా నమ్మకమున్న స్నేహితుడి దగ్గర పంకజం కథ చెప్పాడు. కొన్ని క్షణాలాలోచించి అతనన్నాడు.

"ఇటువంటివి అసంభవాలేమీ కావు... టిబెటన్లు ఎలా పుట్టించారో వింటే నువ్వు నమ్మవు. టిబెట్ అడవుల్లో తిరిగే కోతుల్లో ఒక కోతికి ఇతర గ్రహవాసుడైన ఒక పురుషుడికి అస్వాభావికమైన కలయికవల్ల టిబెటన్లు పుట్టారుట. ఇది కథ అని అనరు వాళ్ళు.."

'నేనేం చెయ్యాలి...'

"పంకజాన్ని జాగ్రత్తగా గమనించు... కొన్ని నెలల్లో ఆమె పురుడు పోసుకుంటుంది... మనిషికి పుట్టిన వాడు మనలాగే వుంటాడు... నాకూ నమ్మకం లేదు..."

హోప్స్ తిరిగొచ్చాడు. ఏదో వంకతో పంకజం ఇంటికి వెళుతూ వస్తూ వున్నాడు రెండ్రోజులకోసారి.

పంకజం గర్భవతని తెలియగానే ఆదరాబాదరా పెళ్ళి చేసేసారు ఆమె పెద్దవాళ్ళు.. వెర్రివెంగళాయిలా వున్న ఆమె భర్త పంకజంలాంటి పెళ్ళాం దొరికిందని మురిసిపోయాడు. పెళ్ళాం అదివరకే గర్భవతని తెలుసుకోలేని మూర్ఖుడు.

నెలలు గడిచాయి. పంకజం పురుడు పోసుకుంది... పరుగుల మీద హోప్స్ వెళ్ళాడు... పంకజం కొట్టిన దెబ్బ హోప్స్ మర్చిపోలేదు... దివ్యపురుషుడు తాషమరపా ఇంకా గుర్తుంది. తొట్టెలో వున్న బాబును చూశాడు.

"ఫ్... మామూలుగానే వున్నాడు కుర్‌వాయాం.." అనుకుని వెంటనే స్నేహితుడికి ఉత్తరం రాశాడు.

నాలుగో నెలలో పంకజం కొడుకుని

పసుపసి ఆస్ప్రతికి వెడుతూ వుంటే అటకాయించి అన్నాడు హోప్స్.

"దివ్యపురుషుడు. వస్తున్నాడా ఇంకా!"

"దారి తప్పుకో..."

"ఏం చేస్తావ్? ఈ చిన్న దివ్య పురుషుడితో కొట్టిస్తావా?" వెటకారంగా అన్నాడు. మెడలో వేలాడుతున్న స్టెతస్కోపు పొత్తిళ్ళలో బాబు చేతి దగ్గరగా వచ్చింది. వాడు దాన్ని అందుకున్నాడు. మెడకు ఇనుపతాడు వేసి లాగుతున్నట్టనిపించి అరిచాడు హోప్స్!

స్టెతస్కోప్ మెడను నొక్కుతూవుంది అది పసివాడి చేతిలోవుంది. ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవయ్యాయి హోప్స్‌కు. పసివాడి చేతిలోనుంచి బలవంతంగా లాగాడు. అప్పుడు చూశాడు. వాడి చేతి వేళ్ళన్నీ ఒకే లాగున్నాయి. ఒకే పరిమాణంలో. స్నేహితుడి మాటలు గుర్తుకువచ్చాయి.

"మామూలు మనిషికి చేతివేళ్ళు వివిధ సైజుల్లో వుంటాయి.'టేప్' వేరవడంవల్ల పిటిలో తేడా వుంటుంది వాళ్ళకి." భయంతో పరుగు పెట్టాడు.

"ఈ పసివెధవ దివ్యపురుషుడి కొడుకా? వీడు వాడి కొడుకా?.."

ఆ అనుమానం హోప్స్‌కు తీరలేదు అనుమానం నివృత్తి చేసుకోవాలని హోప్స్ ప్రయత్నించలేదు - మళ్ళీ ఎప్పుడూ!

*

